జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 3 | మార్చి | 2025 ◆ పేజీలు : 3

# నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్



*భద్రాచలం, మార్చి 2 (ప్రజాజ్యోతి) :* భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం తెలిపారు. ఈ గిరిజన దర్బార్ 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలని తెలిపారు.



- కనుమరుగు అవ్వద్దనే తాపత్రయం
- డైరెక్టర్ పి అండ్ పి కి వినతులు
- కార్మికులను బదిలీ చేయవద్దంటూ సూచనలు
- జెకె 5 ఓసి కొనసాగించలంటున్న నేతలు!
- పూసపల్లి ఓసిని త్వరితగతిన ప్రారంభించాల్సిందేనని డిమాండ్
- మార్చి 31తో జెకె5 ఓసి బంద్!
- కార్మికులను కాపాడుకునే పనిలో సంఘాలు
- ఇల్లందు కనుమరుగు అవ్వనివ్వమంటున్న నేతలు
- సియం దృష్టికి తీసుకెళ్ళినా ఇల్లందు కాపాడుతామని ధీమా
- యాజమాన్యం ఎలా స్పందిస్తుందోనన్న ఉత్కంఠ!

## పుట్టినిల్లు మనుగడకై...

2 లో..

# కార్మిక సంఘాల ఆరాటం!


1886లో బొగ్గు పుట్టిన ఇల్లందు నేడు భూగర్భ గనులు, ఉపరితల గనులు లేక చరిత్ర నుంచి కనుమరుగయ్యే ప్రమాదం వచ్చిందనే చెప్పొచ్చు. ఒకప్పుడు పదుల సంఖ్యలో భూగర్భ గనులతో 10వేలకు పైగా కార్మికులతో కళకళలాడిన ఇల్లందు ఏరియా నేడు చరిత్ర పుట్టల్లోకి ఎక్కే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతానికి ఇల్లందు ఏరియాకు ఉన్న జెకె 5 ఓసి సైతం మార్చి 31తో బంద్ కావడం కొంత బాధపడాల్సిన విషయమే. పూసపల్లి ఓసి కోసం గత అధికారుల మాదిరిగా ప్రస్తుత అధికారులు అంతలా ఆసక్తి చూపడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

◆ ఇల్లందు, ప్రజాజ్యోతి



## మరోసారి రెచ్చిపోయిన...

# గంజాయి స్మగ్లర్లు



- ఆపేందుకు ప్రయత్నించిన డ్యూటీ కానిస్టేబుల్
- బైక్ తో ఢీకొట్టి పరారైనా గంజాయి స్మగ్లర్లు
- కానిస్టేబుల్ కాలు విరగడంతో చికిత్స కోసం హైదరాబాద్ తరలింపు
- పది రోజుల్లో రెండో ఘటన

*భద్రాచలం, మార్చి 2,(ప్రజాజ్యోతి ):* భద్రాచలంలో మరోసారి గంజాయి స్మగ్లర్లు రెచ్చిపోయారు. ఇటీవలె ఓ కానిస్టేబుల్ ను బైక్ తో ఢీకొట్టి గంజాయి స్మగ్లర్లు పరారీ కాగా, తాజాగా మరోసారి ఆదివారం ఇలాంటి సంఘటనే చోటు చేసుకుంది. ఆదివారం ఆటవీశాఖ చెక్ పోస్ట్ వద్ద విధి నిర్వహణలో ఉన్న రామాచారి అనే కానిస్టేబుల్ సారపాక వైపు వెళ్తున్న బైక్ రాంగ్ రూట్లో వెళ్తుండటంతో అనుమానంతో ఆపేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో బైక్ ఆపకుండా వెళ్తుండటంతో బారికేడ్ అడ్డు పెట్టి ఆపేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో రామాచారి వైపు బైక్ ను తిప్పి అతన్ని బలంగా ఢీకొట్టి ద్విచక్ర వాహనం ఆగకుండా వెళ్లిపోయింది. కిందపడిపోయిన రామాచారిని అక్కడే ఉన్న పోలీసు సిబ్బంది హుటాహుటీన వైద్యశాలకు తరలించగా కాలు విరగడంతో పాటు గాయాలపాలవడంతో హుటాహుటిన మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు. కాగా బైక్ పై ఉన్న వారి వివరాలు తెలియరాలేదు. రాంగ్ రూట్లో బైక్

మిగతా 2 లో...

## పలు శుభకార్యాలకు హాజరైన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే



**టేకులపల్లి,మార్చి 02,ప్రజాజ్యోతి :** ఇల్లందు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆదివారం మండలంలోని పలు శుభకార్యాలకు హాజరై హాజరైనారు. ఏ కాలనీ తండా గుగులోత్ రాంజీ కూతురివివాహానికి హాజరై నవ వధూవరులను ఆశీర్వదించారు.కొత్తతండ గ్రామంలోని దారావత్ ప్రసాద్ దంపతుల కూతురి చెవులు కుట్టిచే కార్యక్రమం హాజరై వారి కూతురి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి బోడ బాలు నాయక్, జ్యోతి, మాజీ ఎంపీటీసీ బాలకృష్ణ, ఆమెడ నాగభూషణం, రేణుఖ, ఎ. శ్రీను, బానోత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నవ వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకుడు కోరం



**టేకులపల్లి, మార్చి02, ప్రజాజ్యోతి :** మండలంలోని ఏ కాలనీ తండా సెంట్రింగ్ రాంజీ కూతురు వివాహానికి హాజరై నవ వధూవరులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు భూక్య దేవా నాయక్, ఇది గణేష్, బండ రజిని, హనుమంతు, బానోత్ రవి, గోవర్ధన్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రధాన కార్యాలయములో దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు



**కొత్తగూడెం సింగరేణి, మార్చి 2, ప్రజాజ్యోతి :** సింగరేణి ప్రధాన కార్యాలయములో ఆదివారము ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను నిర్వహించారు. డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ జి .రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి యూనియన్ నాయకులు, ఉద్యోగులు హాజరై శ్రీ పాదరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దుద్దిల్ల శ్రీపాదరావు ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అంచెలంచలుగా ఎదిగి మూడుసార్లు మంథని నియోజక వర్గం నుండి గెలిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ గా పని చేశారని, ప్రజల మధ్య ఉంటూ వారి కష్టనష్టాలు తెలుసుకొని వారిని అభివృద్ధి పథంలో నడిపిన మహోన్నత వ్యక్తి అని తెలియజేశారు. ఈ కార్యక్రమములో గుర్తింపు సంఘం (ఎఐటియసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్. వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్టియూసి) వైస్ ప్రెసిడెంట్ పీతాంబర రావు, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, డి వై పి ఎం జి కె కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# మార్గదర్శినిలో ఘనంగా ఫేర్ వేల్ డే వేడుకలు

### – విద్యార్థి జీవితంలో 10వ తరగతి కీలకం

**ఇల్లందు, మార్చి 2, ప్రజాజ్యోతి:** విద్యార్థి జీవితంలో 10వ తరగతి కీలకమని మాజీ మున్సిపల్ చైర్మన్, మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణలు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని మార్గదర్శిని గ్రూప్ అఫ్ స్కూల్స్ 10వ తరగతి విద్యార్థులకు పేర్ వెల్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి జీవితంలో పాఠశాల విద్య భవిష్యత్తుకు పునాది లాంటిదని స్పష్టం చేశారు. విద్యార్థి జీవితంలో పాఠశాల విద్య ప్రతి అంశాన్ని విద్యార్థికి చదువుతో పాటుగా సమాజంలోని మంచి చెడులను బోధిస్తుందన్నారు. పది సంవత్సరాలు కష్టపడి చదివిన 10 విద్యార్థులు మరో 20 రోజుల్లో పరీక్షలు ఉన్నందున సమయాన్ని వృధా చేయకుండా ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రతి సబ్జెక్టులో మంచి మార్కులు వచ్చే విధంగా కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాల సాధనకు విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకునేందుకు ఈ ఉన్న కొద్ది సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మార్గదర్శిని విద్యార్థులు భవిష్యత్తులోనూ ఉన్నత స్థాయిలో నిలిచి అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓ. వెంకన్న, ఆవుల భాస్కర్ రావు, శ్రీనివాసరావు, కంది గోపి, సతీష్, భగవాన్ దాస్, రాము, అజిత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.












# పుట్టినిల్లు మనుగడకై కార్మిక సంఘాల ఆరాటం!



**ఇల్లందు, మార్చి 2, ప్రజాజ్యోతి:** 1886లో బొగ్గు పుట్టిన ఇల్లందు నేడు భూగర్భ గనులు, ఉపరితల గనులు లేక చరిత్ర నుంచి కనుమరుగయ్యే ప్రమాదం వచ్చిందనే చెప్పొచ్చు. ఒకప్పుడు పదుల సంఖ్యలో భూగర్భ గనులతో 10వేలకు పైగా కార్మికులతో కళకళలాడిన ఇల్లందు ఏరియా నేడు చరిత్ర పుట్టల్లోకి ఎక్కే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతానికి ఇల్లందు ఏరియాకు ఉన్న జెకె 5 ఓసి సైతం మార్చి 31తో బంద్ కావడం కొంత బాధపడాల్సిన విషయమే. పూసపల్లి ఓసి కోసం గత అధికారుల మాదిరిగా ప్రస్తుత అధికారులు అంతలా ఆసక్తి చూపడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. గత కొన్ని నెలల క్రితం పూసపల్లి ఓసికి ఒకేఒక్క అనుమతి రావడం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి అనుమతులు, కనీసం ప్రస్తావన కూడా రాని పరిస్థితి. దీనిని బట్టి చూస్తే ఇల్లందు ఏరియా మనుగడ పట్ల సింగరేణి అధికారులకు పట్టింపు లేకపోవడం వల్లనే ఆ దిశగా ముందుకు సాగడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇక ఇల్లందు ఏరియా కనుమరుగు కావద్దని ఇటు గుర్తింపు, అటు ప్రాతినిధ్య సంఘాలు ఆరాటంగా ఉన్నాయి. ఎలాగైనా సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందుకు పూర్వ వైభవం తీసుకురావాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 1న ఇల్లందుకు వచ్చిన సింగరేణి డైరెక్టర్ (పి అండ్ పి) కు వేర్వేరుగా వినతి పత్రాలను ఇవ్వడం జరిగింది. ఎలాగైనా ఇల్లందు ఏరియాను కాపాడాలని, జెకె 5 ఓసిని బంద్ చేస్తే కార్మికులు ఇబ్బందులు పడే పరిస్థితులు ఉన్నాయని, జెకె 5 ఓసిలో మరికొంత బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని, వాటిని సైతం వెలికి తీయాలని కోరుతున్నారు. అదేవిదంగా పూసపల్లి ఓసి ప్రాజెక్ట్ పనులను కాలయాపన చేయకుండా త్వరితగతిన ప్రారంభించాలని పేర్కొంటున్నారు. అలా కాకుండా ఇదే వైఖరి అవలంబిస్తే తమ సంఘాల అగ్ర నాయకులతో కలిసి సంస్థ సి అండ్ యండి, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులను కలిసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. జెకె 5 ఓసీని బంద్ చేసి అందులో పని చేస్తున్న కార్మికులను ఇతర ఏరియాలకు బదిలీ చేయాలని యాజమాన్యం చూస్తుందని, అలా చేస్తే ఊరుకోమని ఆ సంఘ నేతలు స్పష్టం చేస్తున్నారు. ఎలాగైనా సరే ఎన్ని ఆందోళనలు, పోరాటాలు చేసైనా సరే ఇల్లందు ఏరియాను కాపాడుకుంటామని సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తుంది. సింగరేణిలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ఇల్లందు ఏరియా మనుగడ కాపాడుతూ, పూర్వ వైభవం కోసం కృషి చేయడం కొంత శుభపరిణామం అయినప్పటికీ మిగిలిన కార్మిక సంఘాలు సైతం వారి కార్యాచరణ రూపొందించి ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కార్మికులు కోరుతున్నారు. సింగరేణి భవిష్యత్ కోసం యాజమాన్యం ఎలా స్పందిస్తుందో, ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న ఉత్కంఠ కార్మికుల్లో నెలకొంది. ఇల్లందు మనుగడ ఉంటుందా లేక కనుమరుగు అవుతుందా అనేది తెలియాలంటే మరి కొన్ని రోజులు వేచి ఉండాల్సిందే.

## మరోసారి రెచ్చిపోయిన గంజాయి స్మగ్లర్లు

(మొదటి పేజీ తరువాయి...)

వెళ్లడంతో పోలీసులు విచారణ చేస్తున్నారు. సీసీ ఫుటేజీ ఆధారంగా బైక్ తో ఢీకొట్టిన వారి వివరాలు సేకరిస్తున్నారు.

### పది రోజుల్లో రెండో ఘటన ...

పది రోజుల క్రితం భద్రాచలంలో ఇదే చెక్ పోస్ట్ వద్ద కానిస్టేబుల్ ను గంజాయి స్మగ్లర్లు ఢీకొట్టి వెళ్లడంతో స్వల్ప గాయాలపాలయ్యారు. కాగా మరోసారి ఇలాంటి సంఘటనే చోటు చేసుకోవడంతో పోలీసులంతా ఆశ్చర్యంకు లోనయ్యారు. నిందితులను ఎలాగైనా పట్టుకోవాలనే లక్ష్యంతో పోలీసులు విచారణ నిర్వహిస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకునేందుకు పోలీసులు సిద్దమవుతున్నారు..

# ఏజెన్సీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

**– సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్**



*భద్రాచలం టౌన్, మార్చి 2(ప్రజాజ్యోతి ):* భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏజెన్సీ చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు 1/70 యాక్టు,పీసా యాక్టు చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని అమలు చేయాల్సిన అధికారులే ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతూ గిరిజన ప్రజలకు అన్యాయం చేస్తా ఉన్నారని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అన్నారు.భద్రాచలం పట్టణం లోని సుందరయ్య నగర్ కాలనీలో సేవాలాల్ సేన మండల అధ్యక్షులు బోడ వీరేందర్ నాయక్ ఆధ్వర్యంలో మండల స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అయన సమావేశానికి ఉద్దేశించి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలలో టెండర్లను గిరిజన ప్రజలకే ఇవ్వాలన్న చట్టాలు ఉన్నప్పటికీ వాటికి ఉల్లంఘన చేస్తూ గిరిజనేతురులకు కేటాయిస్తా ఉన్నారని,భద్రాచలం ఐటిడిఏ పరిధిలో ఉన్న టెండర్లను గిరిజనేతరులకు ఎక్కువ టెండర్లు కేటాయిస్తూ గిరిజన ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న అధికారుల పనితీరు గిరిజన ప్రజల ఆచారాలు సాంస్కృతి సంప్రదాయాల పట్ల ఎలాంటి అవగాహన లేదని కనీసం గిరిజన ప్రజల జీవన విధానాన్ని అర్థం చేసుకొని ఏజెన్సీ ప్రాంతాలలో గల చట్టాలకు లోబడి పని చేయాల్సిన ఉన్న అధికారులు అందుకు అనుగుణంగా పనిచేయకుండా కేవలం షెడ్యూల్ ప్రాంతాల్లో గల వనరులను అభివృద్ధి పేరిట అంటగడుతూ భద్రాద్రి జిల్లాలో ఉన్న గిరిజన ప్రజల జీవనానికి ఆటంకాలు కలిగిస్తున్నారని అన్నారు. గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయకుండా ఎదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు అక్రమంగా ఇసుక గ్రావెల్ మట్టి తోలకాలను ప్రోత్సహించడానికి మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని చట్టాలు అమలు చేయాలని కోరుతున్న గిరిజన నాయకులను బెదిరించడం భయభ్రాంతులకు గురి చేయడం ప్రజాస్వామ్యంలో సరైన పద్ధతి కాదని ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న అధికారులు కానీ ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన రక్షణ కొరకు ప్రత్యేకంగా పనిచేస్తున్న ఐటీడీఏ పిఓ, జిల్లా కలెక్టర్ సైతం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.1/70 యాక్ట్ ,పీసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయకపోతే సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం ఐటిడిఏ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, రమేష్ నాయక్, కిషన్ నాయక్, సీతారాం నాయక్,సురేష్ నాయక్, శేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా రామయ్య నిత్య కల్యాణం



*భద్రాచలం, మార్చి 2( ప్రజాజ్యోతి ):* భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణపుష్పాలతో అర్చన అర్చకులు జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు మురిసిపోయారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యపూజలు భక్తిశ్రద్ధలతో జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన వేడుకలు



*పాల్వంచ, మార్చి 02(ప్రజా జ్యోతి ):* పాల్వంచ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి దుర్గామహేష్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణ యువజన కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా అసెంబ్లి కోఆర్డినేటర్ షేఖ్ షఫీ,అసెంబ్లీ ఓబీసీ అధ్యక్షులు షేఖ్ అమీర్,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్,పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు జగన్నాధం అజిత్,చింతలచెర్వు వేణు, పరిమి శివ, కందగట్ల నరేష్, సన్నీ, చందు,ముళ్ళపాటి శ్రీకాంత్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సావిత్రి ఘనంగా సన్మానం

*పాల్వంచ, మార్చి 02(ప్రజా జ్యోతి ) :* జిల్లా ఒలింపిక్ అసోసియేషన్,ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన ఇంటర్నేషనల్ అవార్డు ప్రదానోత్సవంలో క్రీడలలో విశిష్ట సేవలందించిన డాక్టర్ సావిత్రి గారికి ఇంటర్నేషనల్ ఎమినెన్స్ అవార్డును రాష్ట్ర ప్రభుత్వ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా అవార్డు అందజేశారు,కొత్తగూడెం ఉమెన్స్ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ గా డాక్టర్ సావిత్రి గత 35 సంవత్సరాలుగా వివిధ విభాగాల్లో పిల్లలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో తీర్చిదిదారు,వారి సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు అందుకున్నారు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి ఒక మహిళా ఇంతటి ఘనత సాధించినందుకు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ సావిత్రి ని ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమానికి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి,పాల్వంచ మున్సిపల్ కమీషనర్ శ్రీమతి సుజాత,ఉమెన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ శారద,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు,రాజకుమార్,శ్రీనివాసు సెక్రటరీ రాజేంద్రప్రసాద్,అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ మహీధర్,బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు వెంకటేశ్వర్లు,ఉదయ్ కుమార్,టెన్నిస్ అసోసియేషన్ సభ్యులు అన్నం వెంకటేశ్వర్లు,కబీర్,కృష్ణారావు,నాగేంద్ర,మల్లికార్జున్,నాగరాజు,పద్మజ,రామకిషోర్,వంశీ,మసూద్,డేనియల్ రాంబాబు,పిల్లలు తల్లిదండ్రులు పాల్గొని ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.



## దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు





*ఇల్లందు, మార్చి 2, ప్రజాజ్యోతి:* మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను ఆదివారం ఇల్లందు ఏరియాలోని జియం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఏరియా యస్ఓటూ జియం రామస్వామి శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుద్దిల్ల శ్రీపాద రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా వ్యవహరించాలని, వారు ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ధన్వాడలో జన్మించారన్నారు. శ్రీపాద రావు మంథని నుండి 3 సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎజియం గిరిదర్ రావు, డీజిఎం (పర్సనల్) జీవి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి కె. సాయి స్వరూప్, గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి లచ్చిరామ్, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికు వివాహ ఆహ్వానం



*టేకులపల్లి, మార్చి 02,ప్రజాజ్యోతి :* ఇల్లందు నియోజకవర్గం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఈసం ప్రసాద్ సోదరడి వివాహ మహోత్సవానికి రమ్మంటూ తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసివారి నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం ఇచ్చి శుభలేఖను అందజేసి ఆహ్వానించారు. టేకులపల్లి మండలం రావులపాడు గ్రామంలో జరిగే వివాహానికి తప్పకుండా హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఈసం ప్రసాద్ కోరారు.

## వైభవంగా గ్రామదేవత బోనాలు



*టేకులపల్లి, మార్చి 02, ప్రజాజ్యోతి :* మండలంలోని కోయగూడెం పంచాయతీ శాంతినగర్ గ్రామంలో గ్రామదేవతల జాతర ఆదివారం వైభవంగా నిర్వహించారు. బోనాల సందర్భంగా ఊరంతా బంధువులు, ఆడపడుచులతో నిండిపోయింది. అమ్మవారికి ఉదయం గ్రామస్తులు పూజలు చేశారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం గ్రామదేవతలకు నైవేద్యాలు సమర్పించారు. ఊరు సల్లంగ ఉండాలని, పాడి, పంటలు బాగుండాలని గ్రామస్తులు,గ్రామ పెద్దలు మొక్కుకున్నారు.